Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, అక్టోబరు 25, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

ఢిల్లీ: కర్నూలు బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ?ద్రౌపది ముర్ము ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ఈ ఘటన విచారకరమని పేర్కొన్నారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. మృతులకు సంతాపం ప్రకటించారు. ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్రమంలోనే ప్రధాని కార్యాలయం.. మృతుల కుటుంబాలకు రెండు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అలాగే, క్షతగాత్రులకు 50వేల తక్షణ సాయం ఇవ్వనున్నట్టు తెలిపింది.

# బస్సులో అగ్గి...బతుకులు బుగ్గి

## 19 మంది సజీవ దహనం

- హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న 'వేమూరి కావేరి' బస్సు
- జాతీయ రహదారిపై బైక్‌ను ఢీకొట్టి 200 మీటర్లు అలాగే ఈడ్చుకెళ్లిన డ్రైవర్
- బస్సు కింద ఇరుక్కుపోయిన పల్సర్ బైక్.. పెట్రోల్ ట్యాంకు మూత ఊడి మంటలు
- క్షణాల్లో బస్సుకు వ్యాపించిన అగ్నికీలలు.. సెన్సర్లు పనిచేయక తెరుచుకోని డోర్లు
- బయటికి వచ్చే దారి లేక ప్రయాణికుల ఆర్తనాదాలు.. బస్సులోనే మాడిమసి
- డీఎన్ఏ పరీక్షల అనంతరమే మృతదేహాల అప్పగింత
- 27 మంది సురక్షితంగా బయటకు.. బస్సు ఢీకొనడంతో యువకుడి మృతి



క్షణాల్లో ఇంటికి చేరుకుంటామని అనుకున్న ప్రయాణికులు నిద్రలోనే విగతజీవులుగా మారారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని విషాదంలో ముంచింది. హైదరాబాద్ నుంచి బెం గళూరుకు వెళు తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రై వేట్ బస్సును (నంబర్ 01 ఎన్ 9490) బైక్ ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్ర యాణికులు గాఢనిద్రలో ఉండటంతో తేరుకునేలో పే బస్సు దగ్ధమైపోయింది. ఆ సమయంలో బస్సులో 43మంది ప్రయాణికులు ఉన్నారు.



హైదరాబాద్: హైదరాబా ద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సును కర్నూలు శివారులోని చిన్నటేకూరులో హైవే 44 పై ఓ బైక్ ఢీకొట్టింది. తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో బైక్ బస్సు కిందకు దూసుకెళ్లడం తో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తం వ్యాపించి చూస్తుండగానే బస్సు అగ్నికి ఆహుతైంది. ప్రమాద సమయంలో బస్సులో మొ త్తం 44మంది మంది ఉండగా 19మంది సజీవ దహనమయ్యారు. మృతిచెందిన వారిలో ఆరుగు రు తెలంగాణ వాసులున్నారు. హైదరాబాద్ నుం చి బెంగళూరు బయలుదేరిన ఈ బస్సు, కర్నూలు శివారులోకి రాగానే ఓ బైక్ అతివేగంతో బస్సును వెనక నుంచి ఢీకొట్టి కిందకు దూసుకెళ్లింది. ఈ క్రమంలో బస్సు పెట్రోల్ ట్యాంకును ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ఏం జరిగిందో తెలిసేలోపే మంటలు బస్సు అంతా వ్యాపించాయి. తెల్లవారుజాము కావడంతో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. డీఐజీ కోయ ప్రవీణ్ వివరాల ప్రకారం బస్సులో మొత్తం 43 మంది ఉన్నారు. అందులో 41 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికుల్లో 39 మంది పెద్దలు, ఇద్దరు చిన్న పిల్లలు కాగా వీరిలో 10 మంది

(మిగతా 2వ పేజీలో)




## రేవంత్‌రెడ్డీ.. దమ్ముంటే అశోక్‌నగర్‌కు రా!

- ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయమాటలు చెప్పి మోసం చేశావ్
- ఎన్నికల ముందు వేడుకొని, వాడుకొని, అధికారంలోకి వచ్చాక వదిలేశావ్
- 'కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు' ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు

## మున్సిపాలిటీలకు 2,780 కోట్లు

- నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2,432 పనులకు ఆమోదం
- కొత్త మున్సిపల్ కార్పొరేషన్లకు రూ.30 కోట్లు
- వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సీఎం ఆదేశం

**కొత్త మున్సిపాలిటీలకు 15కోట్లు**



హైదరాబాద్: రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభు త్వం భారీగా నిధులు విడుదల చేసింది. ఒకే సారి రూ. 2,780 కోట్లు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులను తెలంగాణ కోర్ అర్బన్ సిటీ మినహాయించి.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మున్సిపాలిటీలు, కొత్తగా ఏర్పాటైన కార్పొరేషన్లలో ఖర్చు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. మున్సిపాలిటీలకు ఒక్కోదానికి రూ.15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ.30 కోట్లు, గ్రామాలను విలీనం చేసిన మున్సిపాలిటీలకు రూ.20 కోట్ల చొప్పున వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు. ఈ రూ.2,780 కోట్లతో చేపట్టే మొత్తం 2,432 పనులకు సీఎం ఆమోద ముద్ర వేశారు. ఈ పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టాలని, వచ్చే ఏడాది మార్చి నాటికి కచ్చితంగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పురపాలక శాఖ కూడా ముఖ్యమంత్రి వద్దే ఉన్న విషయం తెలిసిందే. పంచాయతీరాజ్ స్థానిక సంస్థలకు ఎన్నికలు ముగిసిన వెంటనే పురపాలక ఎన్నికలు కూడా నిర్వహించనున్న నేపథ్యంలో భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. హెచ్ఎండీఏ

(మిగతా 2వ పేజీలో)



## నిబంధనలను సర్కారే ఉల్లంఘిస్తే ఎలా?

- లిక్కర్ దుకాణాల దరఖాస్తుల గడువు పెంపుపై హైకోర్టు ప్రశ్న
- ఏ నిబంధన మేరకు గడువు పొడిగించారో సర్కార్ చెప్పాలి
- స్వీకరించవద్దని ఎలా చెబుతారని పిటిషనర్లకు ప్రశ్న..
- కేసు విచారణ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యలు..
- తదుపరి విచారణ నేటికి వాయిదా




## దూసుకొస్తున్న మొంథా తుపాను

::: ఏపి, తెలంగాణలో భారీ వర్షాలు

## దేశ నిర్మాణంలో యువత కీలకం

- రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ వర్చువల్ ప్రసంగం
- 51 వేల మందికి నియామక పత్రాలు అందజేత
- ఇవి ఉద్యోగాలు కావు.. జాతి నిర్మాణానికి దక్కిన అవకాశాలు
- యూపీఎస్సీ అభ్యర్థుల కోసం అందుబాటులో 'ప్రతిభా సేతు'
- జీఎస్టీ సంస్కరణలు ఉపాధి ఉత్సవ్‌గా మారాయన్న ప్రధాని






## జూబ్లీహిల్స్ బరిలో 58మంది

::: 2.83 కోట్ల నగదు సీజ్..

# బస్సులో అగ్గి..బతుకులు బుగ్గి

మహిళలు ఉన్నారు. ఇప్పటివరకు బస్సులో నుంచి 19 మృతదేహాలు ఫోరెన్సిక్ బృందం వెలికితీసింది. వీరి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. సురక్షితంగా ఉన్న 19 మందిని గుర్తించామని, వీరిలో పలువు రు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారించేందుకు పోలీసులు, రవాణాశాఖ సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు. %ూశ్రీంశీ =ఖుం% – మున్సిపాలిటీలకు నజరానా ప్రమాదం ఎలా జరిగింది? హైదరాబాద్ నుంచి రాత్రి 10.30 గంటలకు బ యలుదేరిన బస్సు తెల్లవారుజామున 3.30 ప్రాం తంలో చిన్నటేకూరు సమీపంలో బైక్ ఢీకొట్టింది. బైక్ పూర్తిగా బస్సు కిందకు వెళ్లిపోయిందని కర్నూ లు కలెక్టర్ సిరి తెలిపారు. ఢీకొట్టిన వెంటనే మం టలు చెలరేగి క్రమంగా బస్సు మొత్తానికి వ్యాపించాయి. డీజిల్ ట్యాంక్ దెబ్బతినకపోయినా, ముం దు భాగంలో మంటలు తీవ్రంగా చెలరేగినట్లు డీఐజీ తెలిపారు. బస్సును ఢీకొన్న పల్సర్ బైక్ క ర్నూలు ప్రజానగర్‌కు చెందిన శంకర్‌ది అని, ఆ యన అక్కడికక్కడే మృతిచెందినట్లు వెల్లడించారు. బైక్ ఢీకొట్టిన తర్వాత బస్సు దాదాపు 300 మీటర్లు లాక్కెళ్లినట్లు తెలిపారు. ప్రమాద సమయంలో అత్యవసర ద్వారం పగలగొట్టి 12 మంది బయట పడగలిగారు. వీరిని సమీపంలోని కర్నూలు ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో సత్యనారాయణ, శ్రీల, నవీన్‌కుమార్, అఖిల్, హారిక, జ ష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం, రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు. మరో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బస్సు డ్రైవర్లు శివనారాయణ, లక్ష్మయ్యలుగా గుర్తించా రు. ఘటనపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోంది. బ స్సు నడిపిన డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డు పై పడి ఉన్న బైకును ఢీకొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అయితే అంతకుముందే ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. %ూశ్రీంశీ =ఖుం% – నిరుద్యోగులకు మొండిచెయ్యి %ూఎజవతీఅంవఎవత్% ప్రయాణికుల జాబితా ఇదే.. బస్సులో ఉన్నవారిలో అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి (27), కీర్తి (30), పంకజ్ (28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్ (27), ఆకాశ్ (31), గిరిరావు (48), బున సాయి (33), గణేశ్ (30), జయంత్ పుష్వాహా (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41), రమేష్, అనూష, మహ్మద్ ఖైజర్, దీపక్ కుమార్, నవీన్‌కుమార్, ప్రశాంత్, సత్యనారాయణ్, మేఘనాథ్, వేణు గుండ్, చరిత్, చందన మంగ్, సంధ్యారాణి మంగ్, గ్లోరియా ఎల్లెస శ్యామ్, సూర్య, హారిక్, శ్రీహర్ష్, శివ్, శ్రీనివాసరెడ్డ్, సుబ్రహ్మణ్యం, అశోక్, రామారెడ్డ్, ఉమాపతి, అమృత్ కుమార్, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. %ూశ్రీంశీ =ఖుం% – నితీశ్‌దే నాయకత్వం కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు కర్నూలు కలెక్టర్ సిరి ఆధ్వర్యంలో అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా పరిపాలన తరఫున పలు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ : 08518-277305, కర్నూలు ప్రభుత్వాస్పత్రి : 9121101059, ఘటనా స్థలిలో హెల్ప్‌లైన్: 9121101061, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121101075, జనరల్ ఆస్పత్రి హెల్ప్‌డెస్క్ : 9494609814, 9052951010 ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి కర్నూల్ జిల్లా బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రమాదం పైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో మాట్లాడిన సీఎం, తక్షణమే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. గద్వాల్ కలెక్టర్, ఎస్పీ సంఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశించారు. మృతులకు రూ.5 లక్షల పరిహారం బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం ప్రకటించింది. ప్రమాదంలో చనిపోయిన తెలంగాణ పౌరులకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థికసాయం చేయనున్నట్లు తెలిపింది. ఏపి సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి ఈ ఘోర



ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుబా య్ పర్యటనలో ఉన్న సీఎంకు అధికారులు వివరాలు అందచేశారు. వెంటనే సీఎస్, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితులను సమీక్షించారు. ఘ టనాస్థలికి ఉన్నతాధికారులను పంపించాలని కూ డా ఆదేశించారు. బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రైవేట్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశించారు. 16 బృందాలతో దర్యాప్తు: హోం మంత్రి అనిత బస్సు ప్రమాదంపై 16 బృందాలతో దర్యాప్తు చేస్తున్నామని ఏపి హోం మంత్రి అనిత వెల్లడించారు. కర్నూలులో బస్సు ప్రమాదం జరగడం భాదాకరమని అన్నారు. మృతి చెందిన వారిలో ఏపీకి చెందిన మృతులకు 5 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించారు. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మం త్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని, చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని మంత్రి అనిత అన్నారు. మృతుల్లో తల్లి, కుమారుడు ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రం, కర్నూలు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన కృషి డిఫెన్స్ కాలనీ నుంచి బయలుదేరిన తల్లి, కొడుకు ఇద్దరూ దుర్మరణం చెందారు. ఈ సంఘటన తెలియడంతో కాలనీలో విషాదఛాయ లు అలుముకున్నాయి. ఫీల్ మన్ బేబీ (65), ఆమె కుమారుడు కిశోర్ కుమార్ (43) పటాన్‌చెరులోని తమ అక్క పద్మప్రియ, బావ రాము ఇంటికి దీపావళి పండగ సందర్భంగా వచ్చారు. పండుగ అనంతరం వీరిద్దరూ గురువారం రాత్రి పటాన్‌చెరులోని అంబేద్కర్ చౌరస్తా వద కావేరి ట్రావెల్ బస్సులో బెంగుళూరు బయల్దేరారు. బెంగళూరులోని వారి స్వగృహానికి చేరకముందే మార్గమధ్యంలోనే కర్నూల్ జిల్లాలో బస్సు అగ్ని ప్రమాదంలో తల్లి, కొడుకు మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. అదేవిధంగా ప్రమాదానికి గురైన బస్సులో బీరంగూడలో ఎక్కిన అశ్విన్‌రెడ్డి అనే యువకుడు ఉప్పల్ ప్రాంతానికి చెందినట్లు తెలుస్తోంది. తల్లి, కుమార్తె సజీవ దహనం కర్నూల్ జిల్లాలో శు క్రవారం తెల్లవారుజామును జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మెదక్ జిల్లా, శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన మంగ సంధ్యారాణి (43), ఆమె కూతురు చందన (23) సజీవదహనమయ్యారు. సంధ్యారాణి కుటుంబంతో సహా బంధువుల వివాహం కోసం హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం తన కొడుకు శ్రీ వల్లభ్ ఉత్తరప్రదేశ్‌లో ఇంజనీరింగ్



చదువుతుండటంతో వెంటనే వెళ్లిపోగా ఆమె భర్త ఆనంద్‌కుమార్‌గౌడ్ దుబా య్ వెళ్లారు. అయితే, సంధ్యారాణి స్వల్ప అనారోగ్య కారణంగా దుబాయ్ ప్రయాణం వాయిదా వేసుకుని బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తు న్న తన కూతురు చందనను బెంగుళూరుకు పం పేందుకు తోడుగా వెళ్లింది. బెంగుళూరు నుంచి సంధ్యారాణి దుబాయ్ వెళ్లాల్సి ఉంది. ఈ తరుణంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుని తల్లి, కుమార్తెలు ఇద్దరూ సజీవదహనమయ్యారు. విషయం తెలుసుకున్న ఆమె భర్త, కుమారుడు హుటాహుటిన సంఘటన స్థలికి చేరుకున్నారు. దీంతో వారి కుటుంబంతో పాటు స్వగ్రామమైన శివ్వాయిపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. అమ్మా.. ఇంటికి వస్తున్నా అన్నాడు.. అంతలోనే విగతజీవిగా మారాడు! తన పని అయిపోయిన తర్వాత ఇంటికి వస్తానని శివశంకర్ చెప్పాడని అతని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో బైక్ నడిపిన శివ శంకర్ కర్నూలు పట్టణంలోని ప్రజానగర్‌కు చెందిన వ్యక్తి. ఈ సందర్భంగా శివశంకర్ కుటుం బ సభ్యులు ఆసుపత్రి వద్ద కన్నీటి పర్యంతం అయ్యారు. శివశంకర్ గ్రానైట్ పనికి వెళ్తాడని, గురువారం రాత్రి ఇంటికి వచ్చాడని తల్లి యశోద చెబుతూ కన్నీరు మున్నీరుగా విలపించింది. శుక్రవారం తెల్లవారుజామున పని కోసం వెళ్లాడని తెలిపింది. శివశంకర్ ఎక్కువగా గ్రానైట్ పనులకి పల్స ర్ బైక్ పైనే వస్తుండేవాడని, ఆ బైక్‌నే శివశంకర్ వినియోగిస్తుంటాడని యజమాని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనూషరెడ్డి మృతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూ లు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో యాదా ద్రి భువనగిరి జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనూషరెడ్డి సజీవ దహనమైంది. అనూష మరణంతో ఆమె స్వగ్రామం గుండాల మండలం, వస్తకొండూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. వస్తకొండూరు గ్రామానికి చెం దిన మహేశ్వరం శ్రీనివాస్‌రెడ్డిది వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబం. అతనికి ఇద్దరు కుమార్తెలు. రెండవ కూతురు అనుష బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ దీపావళి పండుగ సందర్భంగా వస్తాకొండూర్‌కు వచ్చి బెంగళూరు వెళ్తుండగా కర్నూల్ పట్టణ ప్రాంతంలో ప్రమాదానికి గురై మృతిచెందిది. నిన్నటివరకు గ్రామంలో ప్రజలతో కలివిడిగా తిరిగి.. గురువారం సాయం త్రం బెంగళూరు బ యలుదేరిన అనూష మృతి చెందిందన్న విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు కన్నీరు ము న్నీరయ్యారు. ఆమె మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు హుటాహుటిన కర్నూల్‌కు బయలుదేరారు.

# నిబంధనలను సర్కారే ఉల్లంఘిస్తే ఎలా?


**లిక్కర్ దుకాణాల దరఖాస్తుల గడువు పెంపుపై హైకోర్టు ప్రశ్న**

**ఏ నిబంధన మేరకు గడువు పొడిగించారో సర్కార్ చెప్పాలి**

**స్వీకరించవద్దని ఎలా చెబుతారని పిటిషనర్లకు ప్రశ్న..**

**కేసు విచారణ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యలు..**

## తదుపరి విచారణ నేటికి వాయిదా



హైదరాబాద్: లిక్కర్ దుకాణాల లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణ గడువును రాష్ట్ర ప్రభుత్వం ఎలా మార్పు చేస్తుందని హైకోర్టు ప్రశ్నించింది. సొంత నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘిస్తే ఎలా? అని అడిగింది. ఏ నిబంధన మేరకు గడువు పొడిగించారో చెప్పాలని, లేనిపక్షంలో లిక్కర్ షాపుల ఎంపిక ప్రక్రియను నిలిపివేయాల్సి వస్తుందని చెప్పింది. మరోవైపు ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచితే వచ్చే నష్టమేంటని పిటిషనర్లను ప్రశ్నించింది. దరఖాస్తులను స్వీకరించవద్దని ఎలా చెబుతారని నిలదీసింది. కాగా, ప్రాథమిక ఆధారాలున్నందున ఇరుపక్షాల పూర్తి స్థాయి వాదనలు వినాలని అభిప్రాయపడింది. వాదనలు ముగిసే వరకు ప్రక్రియను నిలిపివేయడమో లేదా ఈ నెల 18వ తేదీని కటాఫ్‌గా తీసుకోవడమో చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. ఏదేమైనా శనివారం మరోసారి వాదనలు వింటామని చెబుతూ, విచారణను వాయిదా వేసింది. మద్యం దుకాణాల దరఖాస్తుల గడువును పొడిగించడాన్ని సవాల్ చేస్తూ హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన డి.వెంకటేశ్వరరావుతో పాటు మరో నలుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్.తుకారాంజీ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ.. 'రాష్ట్రంలో 2025%–%27కు సంబంధించి 2,620 మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు కోరుతూ ఆగస్టు 20న నోటిఫికేషన్ విడుదలైంది. తొలుత దరఖాస్తుల గడువును ఈ నెల 18వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత ఈ నెల 23 వరకు గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 23న జరగాల్సిన డ్రాను 27కు వాయిదా వేసింది. దరఖాస్తుల గడువు పెంపు నిర్ణయం తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చట్టంలోని నిబంధన 12(5)లకు విరుద్ధం. 18వ తేదీ తర్వాత పోటీ పెరిగింది. దీంతో పిటిషనర్లకు మద్యం దుకాణాలు పొందే అవకాశాలు తగ్గిపోయాయి. కారణాలు ఏవైనా గడువు పెంపు చట్టవిరుద్ధం. దుకాణాల కోసం గడువు పొడిగిస్తూ 18న తెలంగాణ ప్రభుత్వ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జారీ చేసిన మెమోను కొట్టివేయాలి. విచారణ పూర్తయ్యే వరకు ప్రక్రియపై స్టే విధించాలి'అని కోరారు.

**ప్రక్రియను నిలిపివేయవద్దు..**

ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. 'పిటిషనర్లు కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ మెమోను సవాల్ చేశారు. ఈ ప్రక్రియకు సంబంధించి జిల్లాల్లో ప్రచురించిన గెజిట్‌ను వారు సవాల్ చేయలేదు. ఈ నెల 18 వరకు మద్యం దుకాణాల కోసం మొత్తం 89,343 దరఖాస్తులొచ్చాయి. ఆ తర్వాత వచ్చిన వాటి సంఖ్య 5,793 మాత్రమే. ఇది చాలా తక్కువ. మొత్తం దరఖాస్తుల సంఖ్యలో దాదాపు 5 శాతమే. గడువు పెంపు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. పరిస్థితుల మేరకు గడువు పెంచే అధికారం సర్కార్‌కు ఉంటుంది. దుకాణాల కేటాయింపు ప్రక్రియపై ఎలాంటి స్టే ఇవ్వవద్దు. మొత్తం ప్రక్రియపై స్టే ఇస్తే అది సర్కార్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది'అని విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. శనివారం వాదనలు విని నిర్ణయం తీసుకుంటామంటూ విచారణను వాయిదా వేశారు.

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 58 మంది పోటీలో నిలిచారు. స్క్రూటినీలో 81 మంది నామినేషన్‌లు ఆమోదం పొందగా, 23 మంది వారి నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఉప ఎన్నికల బరిలో 58 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. నవంబర్ 11న పోలింగ్ జరుగుతుందనీ, నవంబర్ 14వ తేదీన ఫలితాలు వెలువడుతాయని, 16వ తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉంటుందని అభ్యర్థుల సమక్షంలోనే వారికి గుర్తింపు పొందిన పార్టీలకు వారి గుర్తులు కేటాయించడంతో పాటు స్వతంత్ర అభ్యర్థులకు కూడా గుర్తులు కేటాయించనున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ వెల్లడించారు. జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ.. కర్ణన్ తెలిపారు. నగదు సీజు రూ. 2,83,83,590లు, మద్యం 512.375 లీటర్లు, డ్రగ్స్ వంటివి 0.197 కిలోల గాంజా, 0.011 గ్రాంల ఎండిఎంఏ, రూ. 1,37,840 విలువజేసే ఇతర వస్తువులను సీజ్ చేసినట్టు కర్ణన్ తెలిపారు. ముగ్గురు ప్రత్యేక పరిశీలకులు ఉప ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం జరుగుతుందని కర్ణన్ వెల్లడించారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడి యం, యూసుఫ్‌గూడలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని, 19 మంది నోడల్ అధికారులను నియమించినట్టు కర్ణన్ తెలిపారు. ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం నవంబర్ 5వ తేదీలోపు పూర్తవుతుందన్నారు. 38 సెక్టార్లకుగానూ 55 మంది సెక్టార్ అధికారులను, పోలింగ్ అధికారులు 600, అసిస్టెంట్ పో లింగ్ అధికారులు 600, ఓపిఓలు 1200 మం దితో మొత్తం 2400 మంది ఎన్నికల ని ర్వహణకు నియమించినట్టు కర్ణన్ తెలిపారు.

## మున్సిపాలిటీలకు 2,780 కోట్లు

పరిధిని తెలంగాణ కోర్ అర్బన్ ఏరియాగా పరిగణిస్తున్న నేపథ్యంలో.. జీహెచ్ఎంసీ, చుట్టుపక్కల వాటికి మినహా అన్నింటికి ఈ నిధులు వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉన్న మున్సిపాలిటీల విస్తరణతోపాటు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలన్నింటిలో అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతోపాటు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి నుంచి ఈ నిధులను మంజూరు చేశారు. ప్రాధాన్యత క్రమంలో ఈ నిధులను ఖర్చు చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, వర్షపు నీరు, మురుగు నీటికి డ్రైన్ల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి, చెరువులు, కుంటల్లో కాలుష్య నివారణ, డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించిన ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, కల్వర్టులు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణ పనులకు ఈ నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

## దూసుకొస్తున్న మొంథా తుపాను

అమరావతి: మొంథా తుపాను దూసుకొస్తుడడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. మొంథా తుపాను ఏపిలో బీభత్సం సృష్టించనుంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండగా రూపాంతరం చెందే అవకాశం ఉంది. ఆదివారం అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉండడంతో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. సోమవారం నైరుతి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉంది. తుపాను ప్రభావంతో ఇవాళ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు,తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రధానంగా దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షపాతం కురిసే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణాలు తదితర పనులను అందుకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. శనివారం నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, ఖమ్మం, భద్రాద్రి–కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురువనున్నాయి.

## రేవంత్‌రెడ్డీ.. దమ్మూంటే అశోక్‌నగర్‌కు రా!

హైదరాబాద్: 'సీఎం రేవంత్‌రెడ్డీ.. నీకు దమ్మూంటే నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపై చర్చించేందుకు పోలీసు భద్రత లేకుండా అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రాగలవా?'అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు, నిరు ద్యోగ భృతి అంటూ నిరుద్యోగులను వేడుకొని, వాడుకొని.. అధికారంలోకి వచ్చాక వదిలేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్‌లో 'కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు'ఆవిష్కరణ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నిలబెట్టు కోకపోతే బట్టలూడదీసి కొడతారని హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడంలేదు కానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చారని ఎద్దేవా చేశారు. జాబ్‌లు నింపాలని అడిగి తే.. జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గల్లా పెట్టెలు నిం పుకుంటున్నారని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి జాబ్ లెస్ కేలండర్ విడుదల చేశా రని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా? అని సీఎంను ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్ అయిందని, రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టా లంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలని పిలుపు నిచ్చారు. విద్య, మున్సిపల్, హోంశాఖల మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఫెయిల్ అయ్యా రని.. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో 1.64 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. 'నోటిఫికేషన్లు ఇచ్చింది, పరీక్ష పెట్టింది, ఫిజికల్ టెస్టు పెట్టింది, ఎంపిక చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అయితే... నియామకపత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 'ఇక గుర్తు పెట్టుకో రేవంత్.. ఈరోజు నుంచి నీకు చుక్కలు చూపిస్తాం'అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు జనార్ధన్, ఇందిర నాయక్, పురుషోత్తం యాదవ్, నవీన్ పట్నాయక్, మోతీలాల్, తిరుపతి, సింధురెడ్డి, లలిత రెడ్డి, శింబు, శంకర్ నాయక్, బాలకోటి, మహేందర్, కుమార్, రాడపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో యువత కీలకం

### ::: రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ వర్చువల్ ప్రసంగం

న్యూఢిల్లీ: దేశంలోనియువతకు సాధికారిత కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ చెప్పారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. యువత విజయమే, దేశం విజయమని ప్రధాని పేర్కొన్నారు. శు క్రవారం జరిగిన 17వ రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 51 వేల మందికి పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పండుగ వేళ శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలకు నియామక పత్రాలు అందుకోవడం ఆనందాన్ని రెట్టింపు చేస్తుందని ప్రధాని తెలిపారు. 'పండుగ ఉత్సాహం, ఉద్యోగం పొందిన విజయం.. ఈ రెండూ కలిసి 51 వేల మందికి పైగా యువత జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి. ఈ కొత్త ఆరంభం సందర్భంగా వారందరికీ, వారి కుటుంబ సభ్యులకు నా అభినందనలు'అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'ఈ రోజు మీరు పొందినవి కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కావు, ఇవి దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనేందుకు లభించిన అవకాశాలు. కొత్తగా నియమితులైన మీరంతా నిజాయితీ, చిత్తశుద్ధితో పనిచేస్తారని, భవిష్యత్ భారతం కోసం మెరుగైన వ్యవస్థలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారని నేను విశ్వసిస్తున్నాను'అని అన్నారు. 'నాగరిక్ దేవో భవ'(పౌరుడే దైవం) అనే మంత్రాన్ని ఎప్పటికీ మరవవద్దని, సేవాభావం, అంకితభావంతో పనిచేయాలని ఆయన యువ కర్మయోగులకు సూచించారు.

# క్రీడలతో విద్యార్థుల సమతుల్య జీవనశైలి అభివృద్ధి

### డీఆర్ఎస్ఐఎస్ డైరెక్టర్, అంతర్జాతీయ స్కేటర్ గర్వ్ అగర్వాల్

### ఘనంగా ప్రారంభమైన డీఆర్ఎస్ ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు



హైదరాబాద్, అక్టోబర్ 24: క్రీడలు విద్యార్థుల సమతుల్య జీవనశైలిని అభివృద్ధి చేసుకోవడానికి క్రమశిక్షణ, దృష్టి మరియు వ్యక్తిగత వృద్ధిని పెంపొందించడానికి దోహదం చేస్తాయని, అవి శారీరక దృఢత్వాన్ని పొందడంలో సహాయపడతాయని, డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్, అంతర్జాతీయ స్కేటర్ గర్వ్ అగర్వాల్ తెలిపారు. హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి, డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు సీసన్ 4 ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రం లోని 69 పాఠశాల విద్యార్థులతో పాటు ప్రభుత్వ జెడ్పి స్కూల్ విద్యార్థులు మొత్తం 1248 పాల్గొన్న ఈ క్రీడా పోటీలను గర్వ్ అగర్వాల్ ప్రారంభించి మాట్లాడుతూ విద్యా ప్రాధాన్యత మూలస్తంభంగా ఉన్న నేటి మారుతున్న ప్రపంచంలో క్రీడలు ఒక విద్యార్థికి తిరుగులేని ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు మరియు ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల ఆత్మగౌరవం, సామాజిక నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని అన్నారు. అంతర్జాతీయంగా రాష్ట్ర విద్యార్థులు ప్రాతినిధ్యం వహించడానికి స్కేటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, కరాటే వంటి క్రీడలలో ఆటగాళ్లను నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం చేయడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే ఇతర ప్రైవేట్ స్కూళ్ల తో పాటు ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులను కూడా ఈ పోటీలలో పాల్గొనడానికి ఆహ్వానించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఎస్ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, స్పోర్ట్స్ కో- ఆర్డినేటర్ డా. ఎంవి. భరత్ కుమార్ పాల్గొన్నారు.





## సారా వినోద్ యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సదర్ మేళా ఉత్సవాలు

నాచారం (వాయిస్ టుడే):నాచారం రాఘవేంద్ర నగర్ లో వైభవంగా సదర్ మేళా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సదర్ ఉత్సవాలు సారా వినోద్ యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి పువ్వులతో అలంకరించి పూజలు చేసి. సదర్ ఉత్సవాల వేదిక వద్దకు తీసుకువచ్చారు. తర్వాత నాచారం రాఘవేంద్ర నగర్ లో సారా వినోద్ యాదవ్ కుటుంబ సభ్యులంద కలిసి యాదవులకు ఘన సన్మానం నిర్వహించారు. సార వినోద్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న సదర్ ఉత్సవాలు గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నమని ఈ ఉత్సవాలు జరుపుకోవడం వల్ల అందరికీ మంచి జరుగుతుంది అని ఆ దేవున్ని కోరుకుంటుమని వినోద్ యాదవ్ అన్నారు.అనంతరం దున్నపోతులతో విన్యాసాలు చేశారు. డబ్బు చప్పులతో డాన్స్ చేశారు. దున్నపోతులను రాఘవేంద్ర నగర్ లోని వీధిల్లో తిప్పుతూ సదర్ మేళా ఉత్సవాలను జరుపుకున్నారు.



## నేలకొరిగిన పంట పొలాలు అన్నదాతలకు వరి నష్టం

వాయిస్ టుడే అక్టోబర్ 24(మాడ్గుల పల్లి ): ఆరుగాలం కష్టపడి పండించిన పంట గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నేలకొరిగినాయి మాడ్గులపల్లి మండలంలోని మండల కేంద్రంతో పాటు గుర్రప్పగూడెం కుక్కడం ఆగ మోత్కూరు కల్వాల



పాలెం పాములపాడు తదితర గ్రామాల్లో వర్షం కారణంగా ఈదురు గాలులకు పంటలు బాగాదెబ్బతిన్నాయి. వానకాలం పంటలపై పంట సీజన్ మొదలుకొని నేటి వరకు ప్రకృతి సహకరించక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి దక్కుతుందో దక్కదో అని రైతులు గుబులు చెందుతున్నారు. వాతావరణం సహకరించక పంటలు నేలకొరవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. లక్షలకు లక్షలు పెట్టుబడి పెట్టి తీరా చేతికందే సమయంలో పంట చేతికి అందకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ముందస్తు నాటుపెట్టిన పంట పొలాలు రైతులు కోత మిషన్ల సహాయంతో పంటలు కోసి మిల్లులకు తరలించడంతోపాటు ఐకేపీ సెంటర్లకు తరలిస్తున్నారు. ఐక్యప్ సెంటర్లో ఉన్నటువంటి ధాన్యం తడిసి ముద్దవ్వడంతో పాటు నీటిలో కొట్టుకుపోతుండడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఎలాంటి జీవనదారం లేని కొంతమంది కౌలు రైతులుగా మారి అప్పులు తెచ్చి పంట పొలాలను సేద్యం చేస్తున్నారు అలాంటి కౌలు రైతులు నేడు పంట చేతికి అందేలా లేదని గగ్గోలు పడుతున్నారు పెట్టిన పెట్టుబడి సైతం చేతికి వస్తుందా! రాదా! అని రైతులు ఆందోళన చెందుతున్నారు

## ఓయూలో కొనసాగుతున్న అధ్యాపకుల నిరసనలు



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ప్రమోషన్స్లో తమకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు గత కొంత కాలంగా వరుస నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(ఔటా) ఆధ్వర్యంలో కామర్స్ అండ్ బిజినెస్ మెనేజ్మెంట్ కాలేజీ వద్ద పలువురు అధ్యాపకులు భోజన విరామం సమయంలో ఆందోళన చేపట్టారు. ఇటీవల యూనివర్సిటీలో నిర్వహించిన సీఏఎస్ ఇంటర్యూల్లో ఎన్నడూ లేని విధంగా 48 మంది అధ్యాపకులను రిజెక్టు చేయడాన్నీ ఔటా తీవ్రంగా ఖండించింది. బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలు, ఉత్తమ పరిశోధనలు చేస్తున్న అధ్యాపకులకు సైతం ప్రమోషన్స్ ఇవ్వకుండా రిజెక్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చేలా యూనివర్సిటీ అధికారులు వ్యవహరిస్తున్నారనీ మండిపడ్డారు. ఈవిషయమై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఓయూ అధ్యాపకులకు న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఔటా అధ్యక్షులు ప్రొ మనోహర్, ప్రొ. వెంకటదాస్ సుజాత, రాంచందర్, గంగాధర్, అపర్ణ, మాధురీ తదితరులున్నారు.





## ప్రతి పండుగలో సైన్స్ ఉంటుంది: కేంద్ర మంత్రి కిషన్రెడ్డి

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):వరల్డ్ ఆర్గనైజేషన్ ఆఫ్ స్టూడెంట్స్ అండ్ యూత్(వోసి) ఆధ్వర్యంలో శుక్రవారం ఓయూలోని ఈసీఈ ఆడిటోరియంలో దీపావళీ మిలన్ పేరుతో నిర్వహించిన వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్రెడ్డి ముఖ్యతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్రెడ్డి మాట్లాడుతూ హిందూ పండుగల వెనుక ప్రకృతితో పాటు సైన్స్ ఉంటుందనీ అన్నారు. భారతీయుల పండుగలు, సంస్కృతి, సాంప్రదాయాలను విదేశీ విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా దీవాళీ మిలన్ వేడులకను నిర్వహిస్తున్న వారిని అభినందించారు. "క్రాకర్స్ కాలుస్తున్న విద్యార్థులతో కిషన్రెడ్డి కలిసి కొంత సేపు దీపావళీ పండుగను ఆనందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, నగరంలోని వివిధ విద్యా సంస్థల్లో చదువుతున్న విదేశీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసులకు వ్యాసరచన పోటీలు అదనపు ఎస్పీ చంద్రయ్య

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి "పనిప్రదేశంలో లింగ వివక్ష " అనే అంశంపై, ఎస్సై మరియు ఆపై స్థాయి అధికారులకు "నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాకు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు,వింగ్స్, ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ లు రమేష్, మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.





## ఉప్పల్‌లో గొలుసు దొంగతనం ఘటన

### స్థానికులు దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగింత

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్‌లోని సెవెన్ హిల్స్ కాలనీలో జరిగిన ఉదయం వాకింగ్కు వెళ్తున్న ఒక వృద్ధ మహిళ నుండి నాలుగు తులాల బంగారు గొలుసును అపహరించుకుని పారిపోతున్న చైన్ స్నాచర్‌ను స్థానికులు పట్టుకున్నారు.

ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, జానకి (64) గా గుర్తించబడిన బాధితురాలు కాలనీ గుండా నడుచుకుంటూ వెళుతుండగా, నిందితుడు అకస్మాత్తుగా ఆమె మెడలోని గొలుసును లాక్కొని పారిపోవడానికి ప్రయత్నించాడు. సహాయం కోసం ఆమె కేకలు విన్న స్థానికులు, దొంగను త్వరగా వెంబడించి, సమీపంలోని సందులో అతన్ని పట్టుకుని, దొంగిలించబడిన గొలుసును తిరిగి పొందే ముందు అతన్ని కొట్టారు.స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు, వారు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా దొంగతనం చేయడం వల్ల బాధితురాలి మెడకు స్వల్ప గాయాలయ్యాయి.ఆ సంఘటన జరిగిన సమయంలో నిందితుడు స్విగ్గీ టీ-షర్ట్ ధరించి ఉన్నాడు. దొంగతనం తర్వాత అతను బైక్ పై వచ్చి, దానిని వదిలిపెట్టి, కాలినడకన పారిపోవడానికి ప్రయత్నించాడని, కానీ స్థానికులు అతన్ని పట్టుకున్నారని తెలుస్తోంది. ఈ ప్రాంతంలో గొలుసు దొంగతనాలు పెరుగుతున్నాయని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు.భద్రతా చర్యలను పటిష్టం చేయాలని పోలీసులను కోరారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## ప్రతీ నాయకుడు, కార్యకర్త మరింత మెరుగ్గా క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలి

### క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...

జూబ్లీహిల్స్, 24 అక్టోబర్( వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం రోజు 103 - బోరబండ డివిజన్ లోని బిఆర్ఎస్ శుక్రవారం రోజు క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ లతో నిర్వహించిన సమావేశానికి బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మాజీ మంత్రి మరియు ప్రస్తుత ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు హాజరై ఎన్నికల ప్రచార తీరును పరిశీలించి, గెలుపే లక్ష్యంగా చేపట్టవలసిన ప్రచార తీరును బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతీ నాయకుడు, కార్యకర్త వారికి కేటాయించిన ప్రాంతాలలోని ఓటరును క్షేత్రస్థాయిలో కలిసి గత పదకొండేళ్లలో మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధపు హామీలను, మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డును చూపించి హామీల అమలుపై నిలదీసేలా ప్రతీ ఇంటికి బాకీ కార్డులు అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు క్రిష్ణ మోహన్, క్లస్టర్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉప ఎన్నికల ప్రచారంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 24 అక్టోబర్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల లో భాగంగా బోరబండ డివిజన్ సైడ్ 3కాలనీ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతు గా రాష్ట్ర మంత్రి సీతక్క ( దనసరి అనసూయ ) గారి తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్ , బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దిన్ సతీమణి హబీబా సుల్తానా గ... ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుపుతూ గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు..ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు బండ్రు శోభా రాణి , మువ్వ విజయ్ బాబు , కార్పొరేటర్ ముస్తఫా ,డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు,ప్రజలు ఈ ప్రచారం లో పాల్గొన్నారు...

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి కలిసి నవంబర్ 26వతేదీన జరిగే తన కుమార్తె పెళ్లికి రావలసిందిగా కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు. బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి-ఉమారెడ్డి దంపతుల ఏకైక కూతురు శ్రీభార్గవిరెడ్డి పెళ్లి నల్లగొండ వాస్తవ్యులు ముదిరెడ్డి వెంకటరెడ్డి-శ్రీలక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు హృదయ్ కుమార్ రెడ్డితో హన్మకొండ రాంపూర్ రెడ్డి కన్వెన్షన్ హాలులో వచ్చే నెల 26వతేదీ ఉదయం 10:46 గంటలకు జరుగుతుంది. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,వేం రామ చంద్రారెడ్డిలు ఎంపీ రవిచంద్రను శుక్రవారం కలిసి పెళ్లి పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలం చాడ గ్రామంలో కొత్తోజూ వనజ రవి లబ్ధిదారుల యొక్క ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం యటా పొట్టేలు,పట్టు బట్టలు అందజేశారు. నూతన గృహ ప్రవేశం చేసినందుకు వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు సూచనలు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వివిధ దశలో పూర్తయిన వెంటనే తమ ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ... గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి, అందులో ఎన్ని ఇండ్లు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయిన లబ్ధిదారుడు లలిత నాగార్జున గౌడ్ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు 3 దశల్లో 4 లక్షలు రూపాయలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు కూడా పూర్తి చేసుకొని త్వరగా గృహ ప్రవేశం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్చార్జిగా.. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు ను జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్చార్జిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెలజితేందర్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఈ నియమాకానికి ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విశ్వనాథన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ పొన్నం ప్రభాకర్ ల ఆదేశానుసారం ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సేవాదళ్ కార్యకర్తలను సమన్వయం చేసుకొని జూబ్లీహిల్స్ డివిజన్లో ఇంటింటా తిరిగి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి గెలుపు కోసం కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించడం ఖాయమని పిట్టల బాలరాజు అన్నారు.నా నియమాకానికి సహకరించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు ధన్యవాదాలు తెలిపారు.





# కృష్ణానగర్ మైనారిటీలతో ఎంపీ వద్దిరాజు సమావేశం

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలతో పాటు మైనారిటీలు కూడా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, మంత్రిమండలిలో స్థానం కల్పించకుండా అవమానిస్తుండడం విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మహమూద్ అలీకి ముఖ్యమైన హెూం మంత్రిత్వ శాఖనిచ్చి ఉప ముఖ్యమంత్రిని చేశారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా ఎంపీ రవిచంద్ర కాలునొప్పితో బాధపడుతూ కూడా కృష్ణానగర్ లో పలువురు ముస్లిం ప్రముఖులను కలిసి ప్రచారం నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం నాయకులతో మాట్లాడుతూ,కేసీఆర్ గొప్ప లౌకిక వాది అని,అన్ని మత విశ్వాసాలను గౌరవించారని,



శాంతిభద్రతలు విల్లసిల్లాయని వివరించారు.మైనారిటీలను ఉన్నత విద్యావంతులను చేసేందుకు గాను 250కి పైగా ప్రత్యేక గురుకులాలను ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యనందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.బాల్య వివాహాలను రూపుమాపేందుకు గాను షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి లక్షా పదహారు రూపాయల చొప్పున ఉచితంగా అందించారని పేర్కొన్నారు.ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే వారికి 20 లక్షలతో పాటు విమానం టిక్కెట్ కూడా అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.కేసీఆర్ పాలనలో జరిగిన మంచిని, అభివృద్ధిని రేవంత్ రెడ్డి సర్కార్ వల్ల జరుగుతున్న చెడును, బుల్డోజర్ విధ్వంసాన్ని ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు.బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సంపూర్ణ మద్దతునిచ్చి,కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు మైనారిటీలను కోరారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట పార్టీ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్,మర్రి రంగారావు,వాసాల వెంకటేష్, ఆర్వీ మహేందర్,మీర్ రహత్ అలీ,గుండ్లపల్లి శేషగిరిరావు,పర్వతం సతీష్,పవన్ రెడ్డి, బస్వరాజు,జగపతి సాయి, శైలేష్,లఖన్ సింగ్, శివరాం ప్రసాద్, శివశంకర్,సునీల్ యాదవ్, మంజులా రాణి ప్రసాద్ చౌదరి, వీ.జీ.హరి ఉన్నారు.



## కెఎం గ్రాండ్ హెూటల్ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### హాజరైన యాదగిరిగుట్ట ఎసిపి శ్రీనివాస్ నాయుడు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శుక్రవారం రోజు కె ఎం గ్రాండ్ హెూటల్ ను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య రిబ్బన్ కట్ చేసి హెూటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ యజమాన్యం ఆరె వెంకటేష్ , జర్నలిస్టు రాష్ట్ర నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ , వడాయిగూడెం మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , పిఎన్ కృష్ణ గౌడ్ లు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం హెూటల్లోని మినీ ఫంక్షన్ హాల్ కు గుమ్మడి కాయ కొట్టి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి అతిధికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సుచి రుచికరమైన టిఫిన్ భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , రాజ్ గోపాల పేట మాజీ సర్పంచ్ ఎల్ల రాజేంద్ర , మర్యాల మాజీ సర్పంచ్ చీరసత్యనారాయణ , వడాయిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్ (డుమ్ము) , ప్రధాన కార్యదర్శి నీలాంజనేయులు గౌడ్ , సీఈఓ నోముల నరసింహ యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు కోల సందీప్ , గుండు రవి తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి, మాసాయిపేట, సైదాపూర్ ,మల్లాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తదితరుల దృశ్యం.

- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ( వాయిస్ టుడే ప్రతినిధి):-



కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ పడమటి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా భువనగిరి మున్సిపల్ లో పనిచేస్తున్న 25 మంది కార్మికులకు నూతన వస్త్రాలను,రోటరీ క్లబ్, జననీ ఫౌండేషన్,మా యొక్క తల్లిదండ్రుల చేతుల మీదుగా బహుకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో కష్టపడి భువనగిరి మున్సిపల్ లో గత 20 సంవత్సరాలుగా పారిశుద్ధ కార్యక్రమాలను చేస్తున్న కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, ప్రతి సంవత్సరం నా జన్మదినోత్సవ సందర్భంగా నాకు తోచిన సహాయాన్ని వారికి అందజేస్తానన్నారు.

- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి)




## లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హైదరాబాద్, అక్టోబర్ 24: 1975 బ్యాచ్ కు చెందిన, 40 మంది పూర్వ విద్యార్థుల ఆట పాటలతో సందడి చేశారు. గోషామహల్ - అబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్, పూర్వ విద్యార్థులు ( 1975లో పట్టభద్రులైన వారు ), గోల్డెన్ జూబ్లీ వేడుకలను అత్యంత కనుల పండుగ ఆహ్లాదవాతంలో నిర్వహించారు. 1975 సంవత్సరంలో ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రపంచంలోని యూరప్ ఆస్ట్రేలియా, కెనడా, యూఎస్ఏ, యూకే, తదితర దేశాల్లో ఉన్నత హెూదాలో కొనసాగుతున్న విద్యార్థులంతా ఒకతాటిపై వచ్చి దాదాపు 40 మంది విద్యార్థులు, తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు. ఆనాడు చదువుకున్న పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాల యూనిఫామ్ బెల్టు ధరించి తమ పాత తరగతి గదిలో బెంచీల పైన కూర్చున్నారు. 50 సంవత్సరాల క్రితం బోధించిన గురువులు, మేరీ జోసఫిన్, ఎస్ నరసింహులు, వారితో కలిసి తరగతి గదిలో, ఆనాడు మాట్లాడుకున్న ముచ్చట్లు చదువు పాఠాలపైన, చెప్పే విధానం పైన, మాట్లాడుకోవడం అక్కడే ఒక్కసారిగా ఆకలి తర్వాత నెలకొంది. అనంతరం విద్యార్థులంతా, పాఠశాల ఆవరణలో ఉన్న క్యాంటీన్లో అల్పాహారం ఆస్వాదించారు. తమ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా లిటిల్ పవర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీ ఉపాధ్యాయులు, సంపత్, అజిత్, రమేష్, బాల్ రెడ్డి, బ్రిడ్జ్ మోహన్, శ్రీధర్, సురేష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, డాక్టర్ రవికుమార్, హర్షద్ ఆయుబ్, కేజియా, తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపు ఓటములు సహజం, శారీరక మానసిక దృఢత్వానికి ఆటలు ఆడటమే మేలు

**ఆటల్లో కూడ ఉన్నత స్థాయికి వెళ్లోచు...**

**గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ మనీలా ..**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 25 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని మీని స్టేడియంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీనిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మేరా భారత్, వాజపేయి యూత్ అసోసియేషన్ సభ్యులు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది. దీంట్లో భాగంగా ఈ రోజు కబడ్డీ బాలికల మ్యాచ్ మైనారిటీ స్కూల్ ఫైనల్ మ్యాచ్ గెలిచింది. వాలీబాల్ మోడల్ స్కూల్ టీం గెలిచింది. రన్నింగ్ 100 మీ రిస్వంత్ మొదటి స్థానం సిద్ధార్థ్ రెండవ స్థానం హుస్సేన్ మూడవ స్థానంలో గెలిపోందారు. బ్యాడ్మింటన్ సింగిల్స్ విన్నర్ గంగిశెట్టి అఖిల్, రన్నర్ మనీచందర్, జూనియర్ విన్నర్ రిస్వంత్, రన్నర్ మహేందర్, గెలుపోందారు. గెలుపొందిన వారికి క్రీడా సామగ్రి, బహుమతులు, సర్టిఫికెట్ ఎంఈఓ మనీలా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మనీలా మాట్లాడుతూ యువత క్రీడల వైపు చూస్తే సత్త చాటి, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. సెల్ ఫోన్ చూడకుండా ప్రతి రోజు మీకు నచ్చిన క్రీడా పోటీలు ఆడితే, శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉండోచని తెలిపారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, స్పోర్టీవ్ గా తీసుకుంటూ విజయం కోసం ప్రయత్నిస్తే, సాధ్యం కానిది ఏదీ ఉండదని తెలిపారు. నిజజీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, కుమారస్వామి, బోనగిరి రాజేష్, మొలుగురి గణేష్, పిఈటీలు శ్రీనివాస్, ఎంపైర్ జాల శ్రీనివాస్, ఠాకూర్ దీలిప్, జాల రాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## తడిసన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 25 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ రైతులు అనేక పెట్టుబడులు పెట్టి కష్టాన్ని ఓర్చుకోని వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతుకుతున్న జీవనం గడుపుతున్న రైత%శీ%గాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోతే ఆర్థికంగా నష్టపోతారు కష్టపడి పండించిన పంట చేతికీ వచ్చిన పంటను అమ్ముకుందాం అనుకుంటే కొనుగోలు అధికారులు అనేక కోరువులు పెట్టడం వలన రైతులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు ధాన్యం అమ్ముకుందాం అని కొనుగోలు సెంటర్ కు తీసుక వచ్చి రోజుల కొద్దీ మార్కట్ కాలం గడిపిన చివరికీ అకాల వర్షాలతో కుడా చేతికి వచ్చిన ధాన్యం పంట అంత నీళ్లలో కలిసిపోతుంది రైతులు తడిసిన ధాన్యాన్ని అమ్ముకుంటే మిల్లర్లు తరుగు పేరిట కట్టింగ్ చేస్తున్నారు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సమానంతర%శీ%గా స్థలం లో లేకపోవడం తో వర్షం వస్తే నీరు నిలిచి ధాన్యం కుప్పల కింది కీ తడిసి పోతుంది కావలిసి అన్ని తారీపిన్ ఉండాలిసి ఉండే అవి సరి పోయే పరిస్థితి లేదు కొనుగోళ్ల లో వేగవంతంగా లేకపోవడం వలన రైతులు రోజుల కొద్దీ ఉండడం వలన రైతులు కష్టాలు నష్టల పలు అవుతున్నారు కనీసం ఇప్పటికై ప్రభుత్వం కొనుగోళ్ల ను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి పట్టణ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ మరియు రైతులు పాలుగోన్నారు



## అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా 17వ బెటాలియన్‌లో బైక్ ర్యాలీ

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్ లో 17వ బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ.సురేష్ ఆదేశాల మేరకు సమాజంలో శాంతి పరిరక్షణకి అసాంఘిక శక్తులతో జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం శుక్రవారం రోజు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ సర్దాపూర్ లో గల బెటాలియన్ మెయిన్ గేటు వద్ద నుంచి ప్రారంభమై జగ్గారావు పల్లె నుండి పెద్దూరు మీదుగా సిరిసిల్ల వరకు కొనసాగింది. పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు జగదీశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భీమన్న గుట్ట భూకేటాయింపుపై ముదిరాజ్ సంఘం విజ్ఞప్తి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 24: నిర్మల్ జిల్లా కేంద్రంలోని భీమన్న గుట్ట స్థలంపై భూకేటాయింపు విషయంలో ముదిరాజ్ సంఘం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించింది. భీమన్న గుట్ట ప్రాంతం తమ కులపారంపర్య ఆరాధ్య స్థలం కాగా, గత అనేక దశాబ్దాలుగా భీమన్న దేవుడిని ఆరాధిస్తూ, ఆ ప్రాంతంలో పండ్ల సాగు ద్వారా జీవనోపాధి కొనసాగిస్తున్నామని చెప్పారు. వారివారి వివరాల ప్రకారం, 2003 సంవత్సరంలో జరిగిన సర్వేలో సర్వే నెంబర్ 530లోని సుమారు 63 ఎకరాల స్థలం ముదిరాజ్ సమాజానికి సంబంధించినదిగా అధికారికంగా గుర్తించబడిందని తెలిపారు. అయితే, తాజాగా ఆ ప్రాంతంలో ప్రభుత్వ నిర్మాణాలు మరియు కమ్యూనిటీ హాల్ల నిర్మాణానికి చర్యలు ప్రారంభమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తమ వారసత్వ స్థలమైన భీమన్న గుట్టలో భీమన్న దేవాలయం, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కనీసం 15 ఎకరాల భూమిని కేటాయించాలని సంఘం రెవెన్యూ అధికారులను కోరింది.



## కేకే మహేందర్ రెడ్డి తనయుని పెళ్లి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెళ్లి శుభాకాంక్షలు

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24: హైదరాబాద్ లోని రాజేంద్ర నగర్ ఆనంద కన్వెన్షన్ హాల్లో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, గడ్డం నర్సయ్య, గోనె ఎల్లప్ప, ఆకునూరి బాలరాజు, గోలి రమణ, శీను, ప్రవీణ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఇతర పార్టీల నాయకులు, కలసి నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్టోబర్ 25,26 రెండు రోజులపాటు మెగా జాబ్ మేళా

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- హుజూర్ నగర్ లో ఈ నెల 25న సింగరేణి క్యాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారు ఒక్కరోజు నిర్వహించే." మేఘా జాబ్ మేళా" ను రెండు రోజులకు పొడగించడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ మెగా జాబ్ మేళాలో 150 ప్రైవేట్ సంస్థలు దాదాపు 2000 నుండి 5000 వరకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు అంచనాకు మించి ఎక్కువ సంఖ్యలో మెగా జాబ్ మేళా కు హాజరయ్యే అవకాశం ఉన్నందున అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా ఉండడం కోసం రెండు రోజులపాటు మేఘా జాబ్ మేళా అనగా ఈనెల 25.(శనివారం) 26 (ఆదివారం )రెండు రోజులు నిర్వహించబడుతుందని, ఈ సదావకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## భయాందోళనలో బీసీ బాలికల హాస్టల్ విద్యార్థినులు

**జిల్లా అధికారులు స్పందించాలంటూ పేరెంట్స్ విజ్ఞప్తి**

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 24 (వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఎన్.కె.నగర్‌లో ఉన్న బీసీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులు భయాందోళనలో జీవిస్తున్నారు. పాత బిల్డింగ్‌లో వసతులు లేకపోవడంతో పాటు, ఎప్పుడెప్పుడు కూలిపోతుందోనన్న భయం విద్యార్థినులను వెంటాడుతోంది. తల్లిదండ్రుల మాటల్లో ం "మన పిల్లలు ప్రాణాలు పణంగా పెట్టి చదువుకుంటున్నారు. బిల్డింగ్ ఎప్పుడైనా కూలిపోతుందేమోనని భయపడుతున్నారు. అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా ప్రాణహాని జరిగితే జిల్లా అధికారులు బాధ్యత వహించాలి" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పరిసరాలు ప్రమాదకరం**

హాస్టల్ చుట్టూ అడవి వంటి చెట్లు పెరిగిపోవడంతో విషసర్పాలు, తేళ్లు తిరుగుతున్నాయనే భయం విద్యార్థినుల్లో నెలకొంది. అంతేకాకుండా, హాస్టల్ పక్కనే పెద్ద డ్రైనేజీ ఉండటం వలన దోమల బెడద తీవ్రంగా ఉంది. "మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయేమోనని ప్రతిరోజూ ఆందోళనలో ఉన్నాం" అని విద్యార్థినులు చెబుతున్నారు.

**కొత్త బిల్డింగ్ పనులు నిలిచిపోయాయి**

సింగరేణి ఉమెన్స్ కాలేజీ ఎదురుగా ఉన్న పాత బీసీ బాలికల హాస్టల్‌ను గతంలో డిస్మాంటిల్ చేసి, కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ పనులు నిలిచిపోయాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. "ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు చేపట్టలేదు" అని వారు తెలిపారు.

**పేరెంట్స్ విజ్ఞప్తి**

"ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి కొత్త హాస్టల్ భవనాన్ని తక్షణం పూర్తి చేయించి, విద్యార్థినులను ఆ భవనంలోకి తరలించాలని కోరుతున్నాం" అని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.



## హుస్నాబాద్‌లో సురభి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**పేద ప్రజలకు సేవ చేయడమే సురభి హాస్పిటల్ ప్రధాన లక్ష్యం: డా. రఫీ**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 25 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు సురభి హాస్పిటల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సురభీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డీన్ డా: రఫీ మరియు CED డా" దీప్తి రావు మాట్లాడుతూ సురభి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్నటువంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, అలాగే హాస్పటల్లో గల వైద్య సేవలను గురించి కూడా వివరించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుమారు 580 పై చిలుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో 360 వరకు రక్త పరీక్షలు,మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హాస్పిటల్ కి రెఫెర్ చేసి ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో DMS డా" శ్యామ్ , ఇంటెన్సివిస్ట్, డా" యోగేందర్ ACP సదానందం, SI లక్ష్మారెడ్డి, AMC ఛైర్మెన్ తిరుపతి సింగిల్ విండో ఛైర్మన్ శివయ్య AMC వైస్ ఛైర్మన్ చందు, Ex MPP. వెంకన్న , కౌన్సిలర్ సది , కౌన్సిలర్ పద్మ , పందిళ్ల సర్పంచ్ రమేష్ , కౌన్సిలర్ వాలా నవీన్, మరియు 60 మంది సీనియర్ డాక్టర్లు మరియు నర్సింగ్ స్టాఫ్, మార్కెటింగ్ బృందం మరియు సపోర్టింగ్ స్టాఫ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పురాణాలలో కుంభకర్ణుడు ఆరు నెలలు తిని.. ఆరునెలలు నిద్రపోయినట్లుగా కేసీఆర్ రాజకీయం ఉంది

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):- పురాణాలలో కుంభకర్ణుడు ఆరు నెలలు తిని ఆరునెలలు నిద్రపోయినట్లు గా కేసీఆర్ రాజకీయం ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కాలు బయట పెట్టకుండా, చెట్టుకు హాయిగా కుర్చీ వేసుకొని, నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఏడవడం సమంజసం కాదన్నారు.

కనీసం పార్టీ ఆఫీసు కు కూడా రాకుండా నాయకులనే ఫామ్ హౌస్ కు పిలిపించు కుంటున్నడంటేనే ఆయనకు పార్టీ మీద ఉన్న గౌరవంఏమిటోతెలిసిపోతుందన్నారు. అధికారం ఉన్నప్పుడు ఫామ్ హౌస్, పోయాక కూడా ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారన్నారు. రోజుకు 18 గంటలు పనిచేసే మా ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు...జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఘనవిజయం ఖాయమని కేసీఆర్ అంటున్నాడు.. ఎందుకు గెలిపిస్తారు...? ముందు అసలు మీకు డిపాజిట్ వస్తుందో రాదో చూసుకోండని అన్నారు...బీఆర్ఎస్ ను గెలిపించడానికి కేసీఆర్ ఒక్క కారణంచెప్పాలన్నారు. తెలంగాణను నాశనం చేశావనే ఓడించి నిన్ను ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టారన్నారు..ఇంకా ఏ మోహం పెట్టుకుని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ రౌడీ షీటర్ కు టికెట్ ఇచ్చిందని కేసీఆర్ అనటం బాధాకరమన్నారు...ఒక బీసీ యాదవ బిడ్డను రౌడీషీటర్ అని కేసీఆర్ అవమానించాడు. బీసీలను రౌడీలుగా చూపించడానికి కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారు..బీసీలు అంటే అంత చులకనగా కేసీఆర్ కు కనిపిస్తున్నారా..? బడుగు బలహీన వర్గాలను కించే పర్చేలా మాట్లాడుతున్న కేసీఆర్, కేటీఆర్ కు తగిన బుద్ది చెప్పాలన్నారు. నవీన్ యాదవ్ పైన రౌడీ షీట్ ఉందా..? ఎన్ని కేసులు ఉన్నాయో కేసీఆర్ చూపించాలి..అయ్య కేసీఆర్ ఏమో కాంగ్రెస్ అభ్యర్థి రౌడీ షీటర్ అంటాడు.. కొడుకేమో సల్మాన్ ఖాన్ అనే రౌడీ షీటర్ కు కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటాడు. సల్మాన్ ఖాన్ అనే వాడిపైన 32 కేసులు ఉన్నాయని, కేటీఆర్ .. సిగ్గుందా ఎలా పార్టీలో చేర్చుకున్నావు..? .కేటీఆర్, కేసీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతుంటే బీఆర్ఎస్ లోని బీసీ నాయకులు ఎందుకు నోరు తెరవడం లేదన్నారు..? మాజీ మంత్రులు శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మధుసుదనాచారి లాంటివారు నోరు మెదపడం లేదు ఎందుకన్నారు.. కల్వకుంట్ల కుటుంబం అహంకారాన్ని, బీసీ వ్యతిరేక చర్యలను బడుగులు బలహీన వర్గాలు గుర్తుపెట్టుకుని బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 25 అక్టోబరు 2025

# ఎకరానికి పంట నష్టం 30 వేలు ఇవ్వాలి

## అకాల వర్షంతో పడిపోయిన పంటలను పరిశీలించిన జూలకంటి

మిర్యాలగూడ, వాయిస్ టుడే అక్టోబర్ 24: ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామ శివారులో ఆకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. నేరుగా పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 40 వేల కు పైగా పెట్టుబడి పెట్టారని తీరా ఇప్పుడు ఆకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నదన్నారు. గత 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటన చేసి విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలోని నిరుద్యోగులు ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి యార్లగడ్డ

### గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్ హబ్‌లో ఉచిత శిక్షణా తరగతులు

కృష్ణా జిల్లా ప్రతినిధి గన్నవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ద్వారా గన్నవరం లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ వివియస్. కృష్ణమోహన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాల మేరకు పాలిటెక్నిక్ కళాశాల లోని స్కిల్ హబ్ లో ఆఫీస్ అసిస్టెంట్ కోర్సు పై ఉచిత శిక్షణ ఇస్తామని, వచ్చే నెల లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి అని, నూతన సాంకేతికతను ఉపయోగించి, నిపుణుల ద్వారా శిక్షణ ఇచ్చి స్థానికంగా ఉన్న పరిశ్రమలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన యువతీయువకులు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు. ఈ కోర్సుకు పదో తరగతి,ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతి యువకులు అర్హులనీ, ఆసక్తి గల అభ్యర్థులు, పూర్తి వివరాలకు 9494005725 నెంబర్లో సంప్రదించి తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## విద్యుత్ నియంత్రికకు తగిలి గేదె మృతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 24: నిర్మల్ రూరల్‌బీ నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగాల్పేట్ శివారులో గల పంట చేనులో మేతకు వెళ్లిన గేదె విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదుముల్ల నారాయణ కు చెందిన గేదె ప్రతిరోజు లాగే మేతకు వెళ్ళింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచె లేకపోవడంతో అటుగా వెళ్లిన గేదె తగిలి మృతి చెందినట్లు రైతు వాపోయాడు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. తన గేదె లక్ష రూపాయల విలువ ఉంటుందని, ప్రభుత్వం తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## కార్తీక మాసం సందర్భంగా వేములవాడ భీమేశ్వరాలయానికి భక్తుల జాతర



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24: కార్తీక మాసం పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ భీమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ పవిత్ర మాసం విశిష్టతను దృష్టిలో ఉంచుకుని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్ని రకాల ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు కోడె మొక్కులను స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఆలయ అధికారులు భారీ భక్త జనసమూహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు చేశారు.



## యూనియన్ బ్యాంక్ కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్

రామకృష్ణాపూర్ అక్టోబర్ 24 (వాయిస్ టుడే): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ ,మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ రాధాకృష్ణ ,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, శాఖ మేనేజర్ సంజీవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్దెరాగడి శాఖ కార్యాలయం ప్రారంభించడం ద్వారా ప్రజలకు బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పొదుపు, బీమా,పెన్షన్ పెట్టబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల ఆర్థిక,అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. శాఖ కార్యాలయాన్ని అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తద్వారా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## బస్సు ప్రమాదంపై గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ దిగ్భ్రాంతి



కృష్ణా జిల్లా ప్రతినిధి గన్నవరం: కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదంలో పలువురు సజీవదహనం కావడంపై గన్నవరం మాజీ శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటన తనను కలిచి వేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా అని వల్లభనేని వంశీ గారు అన్నారు బస్సు ప్రమాదంలో గాయాలైన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలాగే, చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.



## తేనెటీగల దాడి..15 మంది పత్తి కూలీలకు తీవ్ర గాయాలు

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దాదాపు 15 మంది పత్తి కూలీలపై తేనెటీగలు ఒకేసారి దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యారు.ఈ ఘటన కనగర్తి సుద్దాల మధ్య జరిగింది.?వివరాల్లోకి వెళ్తే.. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన 15 మంది కూలీలు ఉదయం పత్తి చేనులో పని చేస్తుండగా, సమీపంలోని తేనెపట్టు నుంచి ఒక్కసారిగా తేనెటీగల గుంపు వారిపై దాడి చేసింది. తేనెటీగల దాడి తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు భయంతో పరుగులు తీశారు. దాడిలో పలువురు కూలీలు స్పృహ కోల్పోయారు. మరికొందరు తేనెటీగల కుట్టడంతో నొప్పితో రోదిస్తూ కనిపించారు. ?కూలీల ఆర్తనాదాలు విన్న స్థానికులు, చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి సహాయంతో గాయపడిన కూలీలను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఒకేసారి ఇంతమంది కూలీలపై తేనెటీగలు దాడి చేయడం స్థానికంగా ఆందోళన కలిగించింది. సకాలంలో స్థానికులు స్పందించడం వల్ల పెను ప్రమాదం తప్పింది. కూలీలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



## క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

రామకృష్ణాపూర్, అక్టోబర్ 24 (వాయిస్ టుడే): క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ శుక్రవారం సందర్శించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు తో కలిసి పరిశీలించారు. మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేయాలని, మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు.

## డిజిటల్ క్లాస్ రూమ్స్ ప్రారంభించిన ఏ ఏ పి సి చైర్మన్ అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు లావణ్య భుజంగం రెడ్డి





చేవెళ్ల...అక్టోబర్ 24(వాయిస్ టుడే) చేవెళ్ల మండలం తంగేడి పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఏఏపిసి చైర్మన్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తమ విద్యను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.డిజిటల్ క్లాస్ రూమ్ ద్వారా పాఠ్యాంశాలు విజువల్‌గా అర్థమయ్యే విధంగా బోధించబడతాయని,ఇది గ్రామీణ విద్యార్థులకు నూతన అవకాశాలను అందిస్తుందని తెలిపారు విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చైర్మన్ ప్రశంసించారు. ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్ గోపాల్, కే వెంకటయ్య, ఉపాధ్యాయులు అనసూయ, రామచంద్రయ్య, విమల, గ్రామ పెద్దలు జాకీర్, ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, గొల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, జంగయ్య, జగన్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య మాట్లాడుతూ డిజిటల్ తరగతికి అవసరమైన వైఫై కనెక్షన్ సదుపాయాన్ని కల్పించిన మల్లేష్ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. డిజిటల్ తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కొనియాడారూ.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి రిమాండ్ రుద్రంగి ఎస్సై, బి, శ్రీనివాస్




వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో, సర్పంచ్ తండా గ్రామంలో అక్టోబర్ 21, 2025 రాత్రి అధిక శబ్దాలతో డీజే మోగించడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. శబ్ద కాలుష్యంపై ఫిర్యాదు అందడంతో పోలీసులు అక్కడికి చేరుకొని డీజే ఆపమని సూచించారు. అయితే డీజే ఆపడానికి నిరాకరించిన ఒక మైనర్ వ్యక్తి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారు. దీంతో రుద్రంగి ఎస్సై బి శ్రీనివాస్ అతనిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించారు. శబ్ద కాలుష్యంపై ఫిర్యాదులు వస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ఆర్ఎంపీ వైద్యం వికటించి అపస్మారక స్థితిలో బాలుడు



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో, రాచర్ల గుండారం గ్రామానికి చెందిన పండుగ దేవేందర్, బాలమణి దంపతుల ఏడేళ్ల కుమారుడు శివన్న కు ఐదు రోజుల క్రితం జ్వరం వచ్చింది. స్థానిక ఆర్ఎంపి వైద్యం అందించగా బాలుడికి దద్దుర్లు వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. మెరుగైన వైద్యం కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. అచ్చిరాని వైద్యం అందించిన ఆర్ఎంపి పై కఠిన చర్యలు తీసుకోవాలని బాలుని కుటుంబ సభ్యులు పోలీసులను కోరారు.

## రైతులకు సబ్సిడీపై ఆధునిక యంత్రాలు

శాయంపేట(వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా(SMAM - సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్)2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను శాయంపేట మండల రైతులకు సబ్సిడీ లో బ్యాటరీ స్ప్రేయర్లు- 141, పవర్ స్ప్రేయర్లు- 29,రోటావేటర్లు- 7,ఎరువు-విత్తన డ్రిల్ - 2, కల్టివేటర్లు- 10,బండ్ ఫార్మర్ - 1,పవర్ వీడర్- 1, బ్రష్ కట్టర్స్ - 2,పవర్ టిల్లర్ -1,స్ట్రా బేలర్ - 2 లు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారు.దీనిలో భాగంగా ఎస్సీ ఎస్టీ మరియు మహిళా చిన్న సన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీ మరియు మిగతా రైతులకు 40 శాతం మేర సబ్సిడీ అందించడం జరుగుతుందని, ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డు జిరాక్స్,పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో వ్యవసాయ విస్తరణ అధికారి ని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి అక్టోబర్ 31 లోపు దరఖాస్తుచేసుకోవాలని సూచించారు.



## మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు బుక్కుల పంపిణీ కార్యక్రమం

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిని పల్లి మండలం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల మల్లేశం లను, మండల కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యత్వ నమోదు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి అమీరిశెట్టి భూమిరెడ్డి, కార్యదర్శి చి%శీ%దం రమేష్, రాధా అంజయ్య, గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, బుర్ర రాజు, నంది సత్తయ్య, జనార్ధన్, సుధాకర్, చేపూరి మహిపాల్, ఐలపురం వెంకటరమణ, బొడ్డు రమేష్, భూమయ్య, పొన్నం రాంబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## నాగార్జునసాగర్కు ఎలక్ట్రికల్ బస్సులు

నాగార్జునసాగర్, అక్టోబర్ 24 వాయిస్ టుడే ప్రతినిధి : పర్యట కేంద్రమైన నాగార్జునసాగర్ కు నల్గొండ జిల్లా కేంద్రం నుండి ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతున్నారు. శుక్రవారం ఎలక్ట్రికల్ బస్సులు నల్గొండ నుండి మాచర్ల వరకు ఎక్సెస్ బస్సులో నడిపారు ఈ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి స్కీం వర్తిస్తుంది మొదటి రోజున ఎలక్ట్రికల్ బస్సులు రోడ్లపై రావడంతోటి ప్రయాణికులు ఎంతో ఆనందంగా బస్సులలో ప్రయాణించారని నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ కంట్రోలర్ నాగిరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రం నుండి నాగార్జునసాగర్ మాచర్ల కు ఎలక్ట్రికల్ బస్సు నడుపుతున్నట్లుగా తెలిపారు ఈ బస్సులు చూడటానికి ఎంతో ఆకర్షణయంగా ఉండడం తోటి ప్రయాణికులు ఎక్కువమంది ఈ పోస్టులలోనే ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు.

## ఒకే రోజు 4 లక్షల 50 వేల రెండు రోజుల ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 24 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం చింతల్ తాన గ్రామానికి చెందిన వంగా సోహన్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల రూపాయలు,వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామానికి చెందిన సంకసాల స్రవంతి కు 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థులకు చేయూత




తొర్రూరు, అక్టోబర్ 24 వాయిస్ టుడే : సేవానిరతిని చాటుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయంలో మెడికల్ సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు శాలువలతో సన్మానం చేసి, 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ తొర్రూరు మండలానికి చెందిన ధర్మారపు లోకేష్, పి సంజయ్,పెద్దవంగర మండలం పోచారం గ్రామానికి చెందిన పోగు ప్రణీత లకు ఒక్కొక్కరికి 20 వేలు, వారికి ఆప్రాన్స్ మరియు స్కెతస్కోపూ లకు రూ.10 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడీజీ లు లయన్ డాక్టర్ కె రాజేందర్ రెడ్డి,లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మేటి వెంకటరెడ్డి, కోలాబరేట్ గ్యాట్ డాక్టర్ పి కిరణ్ కుమార్,డిస్ట్రిక్ట్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న, ఆర్సి దామెర సరేష్ , జెసి చిదిరాల నవీన్, పిఆర్సి లు డాక్టర్ యాదగిరి రెడ్డి, ఆర్ఎస్ టి. వెంకటేశ్వర్లు,క్లబ్ సెక్రటరీ లయన్ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, దేవేందర్ రెడ్డి, రమేష్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## చదువుకున్న స్కూలుకు కంప్యూటర్ వితరణ

తొర్రూరు, అక్టోబర్ 24 వాయిస్ టుడే : తొర్రూరు మండలం గుర్తూరు గ్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి మునిగంటి వీరబ్రహ్మాచారి శుక్రవారం కంప్యూటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎన్ వి సత్యనారాయణ మాట్లాడుతూ, పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి మునిగంటి వీర బ్రహ్మాచారి 1997... 98 ఎస్ ఎస్ సి జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి చదువుకున్నారని ఆయన చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలని కంప్యూటర్ వితరణ చేయడం అభినందనీయమని తెలుపుతూ, విద్యార్థులు విద్యను అభ్యసించి పాఠశాల తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు కూడా ఉన్నంత స్థాయికి చేరిన తర్వాత చదువుకున్న పాఠశాలకు గ్రామానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వీరబ్రహ్మాచారి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ విసంపల్లి బాలకృష్ణ, దాసరోజు నాగేంద్ర చారి, శ్రీలత, నవ్య, ఉపాధ్యాయులు పి శ్రీనివాస్, ఇ రాజ్ కుమార్, కె రాణి, డి కల్పన, పి వెంకటయ్య, ఎస్.కె జాఫర్ అలీ, జి రమేష్, ఏఏపిసి రేణుక, ఓ ఎస్ మౌర్య, బీఈడీ ట్రైనర్స్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిట్‌లో ఘనంగా టెక్నోజియన్-2025

**అట్టహాసంగా ప్రారంభమైన సాంకేతికోత్సవం**

**తరలివచ్చిన వేలాది మంది విద్యార్థులు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వవిద్యార్థిని ప్రొఫెసర్ మాధవీలత**

**చినాబ్ నదిపై వంతెన ప్రాముఖ్యతపై ప్రసంగం**






వాయిస్ టుడే, ఉమ్మడి వరంగల్: నేషనల్ ఇనిస్టిట్యూట్ టెక్నాలజీ(నిట్) వరంగల్ వార్షిక సాంకేతిక మహోత్సవం శుక్రవారం టెక్నోజియన్-2025 ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా నిట్ కళాశాల వరంగల్ పూర్వ విద్యార్థిని ప్రొఫెసర్ మాధవీలత,సాంకేతిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకన్న హాజరై టెక్నోజియాన్ ప్రాముఖ్యతను వివరించారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ కె. కిరణ్ కుమార్ ముఖ్య అతిథులను హృదయపూర్వకంగా ఆహ్వానించి విద్యార్థులు, అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. ఈ ఏడాది జరగుతున్న టెక్నోజియాన్ కు దాదాపు 7000 మంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల నుండి పాల్గొన్నారు. ఫ్యాకల్టీ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ పి. రాధా కృష్ణ టెక్నోజియన్ బృందం చూపిన నిబద్ధత,ప్రొఫెషనలిజాన్ని అభినందించారు. నిట్ వరంగల్ డైరెక్టర్ సుబుధి కార్యక్రమానికి హాజరుకాలేకపోయినప్పటికీ వర్చువల్గా పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు.

అనంతరం ముఖ్య అతిథి ప్రొఫెసర్ మాధవీలత మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ప్రాముఖ్యతను వివరించారు.ఆమె 17 సంవత్సరాల అనుభవాన్ని పంచుకుంటూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ నది వంతెన రూపకల్పన, నిర్మాణ ప్రయాణం గురించి లోతైన అవగాహన అందించారు.359 మీటర్ల ఎత్తులో చినాబ్ నది పైన నిర్మాణం చేయడం జమ్మూశ్రీనగర్ రైల్వే కలను సాకారం చేయడంలో అత్యంత క్లిష్టమైన దశగా నిలిచిందని ఆమె వివరించారు. వంతెన నిర్మాణంలో ఎదురైన సవాళ్లను ఆమె వివరించారు. వంతెన రూపకల్పన నిరంతరంగా పరిణమించిందని, తవ్వకాల సమయంలో బయటపడిన భూభౌతిక పరిస్థితులకు అనుగుణంగా పియర్ పరిమాణాలు,ఫౌండేషన్ రకాలు,నిర్మాణ అంశాలు సవరించబడ్డాయని ఆమె తెలిపారు. తన ప్రసంగంలో ప్రొఫెసర్ మాధవీలత ఇంజనీ రింగ్ దృఢత,సృజనాత్మకత, సంక్లిష్ట సమస్యల పరిష్కారంలో సమన్వయ ప్రాముఖ్యతను వివరిం చారు. రూపకల్పన ఖచ్చితత్వం, స్థలస్థాయి నిర్ణయాలు, బృంద సమన్వయం ఈ మూడు అంశాల కలయికతోనే ఈ మహా ప్రాజెక్ట్ విజయవంతమైందని ఆమె పేర్కొన్నారు. టెక్నోజియన్-2025లో ఈ ఉపన్యాసం ప్రధాన ఆకర్షణగా నిలిచి నిట్ వరంగల్ తన పూర్వ విద్యార్థుల విజయాలను స్మరించుకుంటూ అనుభవాత్మక అభ్యాసం, పరిశ్రమవిద్యా భాగస్వామ్యం,భారత ఇంజ నీరింగ్ ప్రతిభను వేడుక చేసుకునే వేదికగా నిలిచింది.




## నిర్దిష్ట లక్ష్యాలను సాధిస్తూ పోవడమే జీవన సాఫల్యత

**లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**

కరీంనగర్,అక్టోబర్ 24(వాయిస్ టుడే): స్వల్పకాలిక,మధ్యస్థ, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్ణయించుకొని విజయాలు సాధిస్తూ ముందుకు సాగడమే అసలైన జీవన సాఫల్యత అని ప్రముఖ రచయిత,విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కొత్తపల్లి సెయింట్ జార్జి హైస్కూలు ఆవరణలో లీడ్ ఇండియా,శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ రసాయనశాస్త్ర వారోత్యవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రసాయనశాస్త్రం ఒక మిస్టరీ కాదని, రసాయన చర్యలతో ఆటలు ఆడుకోవాలని,అణు నమూనాలతో లోతైన అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు. మన చుట్టు జరుగుతున్న పలు రసాయన ప్రక్రియలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి వైజ్ఞానిక శాస్త్ర అంచులను చేరాలని చెప్పారు. నిత్య జీవితంలో రసాయనశాస్త్ర దృగ్విషయాలను శోధించి ఆకలింపు చేసుకోవాలని అన్నారు. సరళ అణువుల నిర్మాణాలను త్రిమితీయ నమూనాగా అర్థం చేసుకోవాలని అన్నారు. పరమాణువుల లోతులను, అణువుల అమరికను ఆకలింపు చేసుకోవాలన్నారు. పలు అణువుల నమూనాలతో శాస్త్ర విజ్ఞానాన్ని బోధించారు. సభాధ్యక్షత వహించిన స్కూల్ చైర్మన్ ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్య వరకు అత్యంత క్రమశిక్షణతో చదివి రేపటి సమాజానికి దారి దీపంగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రసాయనశాస్త్ర పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## జన వికాస సేవలు అభినందనీయం




జమ్మికుంట అక్టోబర్ 24 (వాయిస్ టుడే): జన వికాస సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పత్తి మార్కెట్ ఎదురుగా గల సంస్థ కార్యాలయ ఆవరణలో అనాధ వృద్ధులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ స్వంత పిల్లలే తల్లిదండ్రులను సరిగ్గా చూడని ఈ రోజుల్లో జనవికాస అనాధ వృద్ధుల ఆలన పాలన చూడడం అభినందనీయమని కొనియాడారు. బాలవికాస సెంటర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ అమూల్య సంస్థ కార్యక్రమాలను వివరించారు. సంస్థ ఆధ్వర్యంలో 550 అనాధ వృద్ధులు ఉండగా జమ్మికుంట ఏరియా పరిధిలో 40 మంది ఉన్నారని, వారికి సంవత్సరానికి ఒకసారి నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందని వివరించారు. దాతల సహాయ,సహకారాలతోనే ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీమతి అనే మహిళ తన తల్లి జ్ఞాపకార్థం ఐదువేల రూపాయలను, ఆబాది జమ్మికుంటకు చెందిన అయాజ్ ఖాన్ తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా పదివేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. ద్రావిడ కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వాగ్గెయ కారుడు రామంచ భరత్ తన తల్లి జ్ఞాపకార్థం ఐదువేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీమతి అనే మహిళ తన శక్తికి మించి 5 వేల రూపాయలు విరాళం ఇవ్వడం పట్ల మున్సిపల్ కమిషనర్ చలించిపోయారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వెల్ నెస్ కోచ్, ఎంతోమంది మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సత్యవతి, అంబాల లతా ప్రభాకర్ , ఉమా రాణి, రజిత జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, ఆసియా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి



తొర్రూరు, అక్టోబర్ 24 వాయిస్ టుడే : మున్సిపల్ కార్మికులకు నెలకు 26వేలు కనీస వేతనం ఇవ్వాలని మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్మికులతో తొర్రూర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,ఇంచార్జ్ మేనేజర్ కట్టస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ మహబూబాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లలో, 128 మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కార్మికులు శానిటేషన్ మరియు ఇతర పనులు చేస్తున్నారన్నారు. వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21000/-, ఇతర అలివేన్సులు 05 వేలు మొత్తం కలిపి 26,000/- చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం 15,600/- మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ, శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు తప్ప, జీతాలు పెంచడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఇన్సూరెన్స్ 20 లక్షలు, అంత్యక్రియల ఖర్చు 20వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ పథకాన్ని ప్రవేటు ఆసుపత్రులకు అనుసంధానం చేయాలన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న రక్షణ పరికరాలైన గ్లౌజులు, షూస్, టార్చ్ లైట్స్, ఆప్రాన్స్, మాస్కులు, సబ్బులు, నూనెలను అవుట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే ఇవ్వాలన్నారు. ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి, నేరుగా మున్సిపల్ శాఖ నుండి వేతనాలు ఇవ్వాలన్నారు.

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిచో త్వరలోనే యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న , తొర్రూర్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి, రామ నర్సయ్య,మాచర్ల మురళి,ధర్మారపు రాజు ,గుడెల్లి సోమయ్య,మంగళపల్లి రాములు,మలిశెట్టి యాకయ్య, సోమయ్య, వెంకన్న,వంగాలచంద్రమ్మ మంగళపల్లిరమ, నగరకంటి వెంకటమ్మ ,నరసమ్మస్వరూప పల్ల సోమక్క, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 25 అక్టోబరు 2025





# శ్రీ వర్షితది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే..

**మృతురాలి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి**

**పాఠశాల ప్రిన్సిపల్నీ సస్పెండ్ చేయాలి - చాతగాని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి**

**మృతురాలి కుటుంబానికి కౌశిక్ రెడ్డి 50వేల ఆర్థిక సాయం**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్ అక్టోబర్ 24 (వాయిస్ టుడే): గురుకులం రెసిడెన్షియల్ పాఠశాల వంగరలో చదువుతున్న శ్రీ వర్షిత ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆత్మహత్యకు పాల్పడిన చిన్నారికి న్యాయం చేయాలంటూ వర్షిత మృతదేహంతో అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నాలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి కూతురు శ్రీ వర్షిత ప్రిన్సిపల్ వేధింపులు భరించలేక మరణించింది అని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన ఆధీనంలో పెట్టుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సింది పోయి వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో విద్యార్థులు అన్ని రకాల వసతులతో పాటు రక్షణతో కూడిన విద్యను అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలతో మొదలుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎలుకలు, కుక్కలు కోతులు కరిచిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతోనే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత ఆత్మహత్యకు కారణమైన ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అసమర్థ పాలనకు విద్యార్థుల జీవితాలు బలవుతున్నాయని అన్నారు. అనంతరం మృతురాలు వర్షిత కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట మృతురాలి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆంగ్ల బోధన.. అరటి పండు ఒలిచినట్టు

నేలకొండపల్లి: మాతృభాషతో పోలిస్తే ఆంగ్ల భాష బోధనలో కొన్ని సవాళ్లుంటాయి. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అపరిచిత మాధ్యమ్యాన్ని పరిచయం చేయటమంటే కత్తిమీద సామే.. నేలకొండపల్లి మండలం పాండవచెలక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ విధులు నిర్వహిస్తున్న షేక్ రెహానాబేగం మాత్రం అరటి పండు ఒలిచి నోట్లో పెట్టినట్టు సులువైన రీతిలో చిన్నారులకు ఆంగ్ల బోధన చేస్తున్నారు. నిరంతర తపన, ఆవిష్కరణలతో తనదైన శైలితో విద్యార్థుల్ని తీర్చిదిద్దుతున్నారు. పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థులకు సైతం ప్రాథమిక పరిచయ భావనలు నేర్పించి వారిలో ఆంగ్లంపై ఆసక్తి పెంచుతున్నారు. కృత్య రూపకంగా బోధిస్తూ విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులు వచ్చేలా చేయగలుగుతున్నారు.

దాతల సాయంతో పాఠశాలలో విద్యార్థులకు బెంచీలు, టై, బెల్టులను అందించారు. ప్రస్తుతం రెహానాబేగం విద్యాశాఖ ఆంగ్ల విభాగంలో స్టేట్ రిసోర్సు పర్సన్‌గా సేవలందిస్తున్నారు. ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో నూతన భాషా బోధనా పద్ధతులు, ఉపగమాల రూపకల్పనలో ఆమె భాగస్థులయ్యారు. ఇటీవల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న రెహానా మండల, జిల్లా రిసోర్ పర్సన్‌గా ఎన్నో వేదికలపై ఉపాధ్యాయులకు శిక్షణ మెలకువలందించారు. వినూత్న బోధనా పద్ధతులను తన పాఠశాలలో పిల్లలకు వంటబట్టించి, వాటి సాఫల్య వైఫల్యాల ఆధారంగా ఉపాధ్యాయులకు బోధిస్తుంటారు. నూతన ఉపాధ్యాయులు, అప్పటికే పనిచేస్తున్న వారికి వృత్యంతర శిక్షణ కార్యశాలల్లో మాడ్యూల్, కరదీపికలు రూపొందిస్తున్నారు. ఇంగ్లిష ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రాంలోనూ పాల్పంచుకున్నారు. 18 ఏళ్లుగా జిల్లాలోని పలు మండలాల్లో పనిచేస్తూ తల్లిదండ్రుల ఆదరాభిమానాలు చూరగొంటున్నారు.

## చదివిన చోటే.. బోధన



మహమ్మదాబాద్ : చదివిన చోట ఒక ఉపాధ్యాయుడు బోధన చేయడమే అరుదు. అలాంటిది అక్కడ ఏడుగురు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. మహమ్మదాబాద్‌లో 63 ఏళ్ల కిందట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రారంభమైంది. నాటి నుంచి ఇప్పటి వరకు 7 వేల మందికి పైగా విద్యార్థులు చదువుకున్నారు. ఇందులో రాజకీయ నాయకులు, క్రీడాకారులు, వైద్యులు, ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, కళాకారులుగా ఎదిగారు. ప్రస్తుతం ఇక్కడ 22 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా వసంతరాణి, పాండురంగారెడ్డి, ప్రభు, శ్రీనివాస్, వెంకటయ్య, షంషీర్, హుసేన్ పూర్వ విద్యార్థులు కావడం గమనార్హం.

## యూట్యూబ్‌లో పరిచయమై రూ.8 లక్షలకు టోకరా

ఆదిలాబాద్ నేర విభాగం : యూట్యూబ్‌లో పరిచయమై రూ.8 లక్షలకు యువతి టోకరా వేసిన ఘటన వెలుగు చూసింది. వన్‌టౌన్ ఎస్ఐ రమ్య వివరాల మేరకు.. అశోక్ రోడ్డులో బంగారు నగలు చేసే వ్యక్తి పది నెలల కిందట యూట్యూబ్ చూస్తుండగా ఒక నెంబరు వచ్చింది. ఆ నెంబరుకు ఫోన్ చేయగా భూక్యా గణేష్ అనే వ్యక్తి పరిచయమై హైదరాబాద్‌కు చెందిన కృష్ణవేణి అనే మహిళను పరిచయం చేశాడు. ఆమె బాధితుడితో పరిచయం పెంచుకొని తనకు బంగారు నగల దుకాణం ఉందని, రూ.5 కోట్ల ఆస్తికి సంబంధించిన పత్రాలు బ్యాంకు లాకర్‌లో ఉన్నాయని నమ్మించింది. తన దుకాణం చూసుకోవటానికి ఎవరూ లేరని ఒక మంచి వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నట్లు నమ్మబలికింది. అనంతరం తనకు ఆరోగ్యం బాగాలేదని అత్యవసరంగా డబ్బు అవసరమైందని.. విడతల వారీగా రూ.8 లక్షల వరకు తీసుకుంది. గురువారం బాధితుడు ఆ యువతికి ఫోన్ చేసి డబ్బుల విషయం అడగగా ఇవ్వను.. ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించింది. దీంతో బాధితుడు శుక్రవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.





# పలు గ్రామాల్లో నూతన వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ ఎగేటి సదానందం**

**ఏపిఎం కొమురయ్య శ్రీనివాస్ సి సి బిఈ సుమలత ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్లు ప్రారంభం**

**ఐలోని సాంబశివ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పోసిని సత్యనారాయణ**

జమ్మికుంట అక్టోబర్ 24 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలంలోని మడిపల్లి, నాగంపేట, వెంకటేశ్వర్ల పల్లె, పల్లెబిజిగిరి షరీఫ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నూతన వడ్ల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మడిపల్లి గ్రామ శాఖఅధ్యక్షులు ఐలోని సాంబశివ రెడ్డిమాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలుతీసుకోవాలనితెలిపారు, అలాగే సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పేర్కొన్నారు. రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఎవరు చెప్పినా అది తగదు మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుందిఅని స్పష్టం చేశారువడ్ల కొనుగోల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ నాయకుడిగా నాదే బాధ్యత అని గ్రామ శాఖ అధ్యక్షులు ఐలోని సాంబశివ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎగేటి సదానందం, మాజీ ఎంపీపీ రాజమల్లు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ పోసిని సత్యనారాయణ, మాకమల్ల అశోక్, ఏపిఎం కొమురయ్య, శ్రీనివాస్, సి సి డి ఈ సుమలత, వి వో ఏ ఐ పరమేశ్వరి, సిఏ ప్రియాంక, సి ఎ స్వప్న, ప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, రెండు సంఘాల హమాలి సంఘం అధ్యక్షులు , గ్రామ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కరీంనగర్,అక్టోబర్ 24(వాయిస్ టుడే): పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు మోసపోయారని డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ఊదరగొట్టి ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని ఆనాడైన ఈనాడైన ఇండ్లు నిర్మించి ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. హుస్సేనీ పురాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భాద్యులు షబానా మహమ్మద్,సమద్ నవాబ్, హనీఫ్, మీరజ్, మసుమ్, ఖలీల్, బషీర్,జాఫర్, ముల్కలా కవిత,అస్తపురం తిరుమల,ఊరడి లత పాల్గొన్నారు.




## భావితరాలకు డ్రగ్స్ రహిత సమాజం అందించాలి: పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్,అక్టోబర్ 24 (వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా పోలీస్ మరియు సంక్షేమశాఖల ఆధ్వర్యంలోనషా ముక్త్ భారత్ అభియాన్ సెలబ్రేషన్స్ లో భాగంగా జరిగిన అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పోలీసు అధికారులు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పోటీల్లో 'నవోదయం'

**నవోదయ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు**

కూసుమంచి: నవోదయ విద్యాలయ సమితి రెండు నెలల వ్యవధిలో వివిధ దశల్లో నిర్వహించిన క్రీడా పోటీల్లో కూసుమంచి మండలం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు రాణించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన క్లస్టర్ స్థాయి పోటీల్లో 36 మంది విద్యార్థినులు, 34 మంది విద్యార్థులు పాల్గొని తమ క్రీడా ప్రతిభ చాటారు. వీరిలో 32 మంది విద్యార్థినులు, 32 మంది విద్యార్థులు రీజనల్ పోటీలకు ఎంపికయ్యారు. రీజనల్ పోటీల్లో పాల్గొని రాణించిన ఏడుగురు విద్యార్థినులు, నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయి(నవోదయ) పోటీలకు ఎంపికయ్యారు. వీరంతా ఇటీవల కాకినాడలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటారు. ఎస్‌జీఎఫ్ఐ (దేశంలోని అన్ని విద్యాలయాలు తలపడే పోటీలు) స్థాయి పోటీల్లో ఎంపికలకు ఎదురుచూస్తున్నారు.. విద్యాలయ ప్రధానాచార్యుడు శ్రీనివాసులు పర్యవేక్షణలో పీటీటీలు కృష్ణ, జ్యోతి తర్ఫీదులో జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులు.



## సేంద్రియ సేద్యం.. ఆరోగ్యహితం

మిర్యాలగూడ పట్టణం: ఇటీవల కాలంలో ఎలాంటి పంటలు సాగు చేయాలన్నా అడుగు మందు నుంచి యూరియా, క్రిమి సంహారకాలు వంటి పలు రకాల రసాయన ఎరువులు వాడాల్సిందే. ఇటీవల కాలంలో ఎలాంటి పంటలు సాగు చేయాలన్నా అడుగు మందు నుంచి యూరియా, క్రిమి సంహారకాలు వంటి పలు రకాల రసాయన ఎరువులు వాడాల్సిందే. ఒక్కో రైతు ఏటా రూ.లక్షల్లో రసాయన ఎరువుల కోసం ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. దీనిని నివారించేందుకు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ రైతుల్లో అవగాహన రావడం లేదు. అయితే తమ కుటుంబం ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పలువురు రైతులు ఇప్పుడిప్పుడే సేంద్రియ బాట పడుతున్నారు. ఈ తరహా వ్యవసాయం చేస్తున్న పలువురు రైతులు 'న్యూస్‌టుడే'తో తమ అనుభవాలు పంచుకున్నారు.